## కౌంటింగ్ సెంటర్ల పరిశీలన



పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 27 : ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించనున్న జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశిలించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్ర పరిచేందుకు స్ట్రాంగ్‌రూం వంటి వాటికి అనువైన వసతులను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ హాలుల్లో వాటర్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ సౌకర్యం పక్కాగా ఉండేలా చూడాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. ఎలక్షన్ అబ్జర్వర్లు పరిశీలన కోసం వచ్చే సమయానికి మరమ్మతులు, ఆధునీకరణ పనులన్నీ పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాళ్లు నరేశ్, శ్రీరాంకుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

## నేడు వర్నిలో కమ్మ కులస్తుల కార్ల ర్యాలీ

- బీఆర్ఎస్ బాన్సువాడ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా..

వర్ని, అక్టోబర్ 27 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా కమ్మ కులస్తులు ఆత్మీయ సంఘీభావ కార్ల ర్యాలీని శనివారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు మేక వీర్రాజు, వెలగపూడి గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 500 కార్లతో ప్రతి మండలకేంద్రం మీదుగా ర్యాలీ కొనసాగి.. తిరిగి వర్ని మండలకేంద్రానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం మండలకేంద్రంలో పోచారం శ్రీనివాసరెడ్డితో ఆత్మీయ సమ్మేళన సభ ఉంటుందని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని కమ్మ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 27 : మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన తొమ్మిది మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు తహసీల్దార్ ఎంఏ. ఖలీం చెక్కులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో గిర్దావర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖలీల్‌వాడి, అక్టోబర్ 27 : నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు (శనివారం) ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు చంద్రశేఖర్, రాజశేఖర్, వీరేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్‌హౌస్, తిలక్‌గార్డెన్, వినాయక్‌నగర్, బోర్గాం, దుబ్బ, న్యూకలెక్టరేట్, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, మిర్చి కంపౌండ్, న్యూహౌసింగ్ బోర్డు కాలనీ, గూపన్‌పల్లి ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రేపు పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

ధర్పల్లి, అక్టోబర్ 27 : డిచ్‌పల్లి మండలకేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్‌లో ఈ నెల 29న నిర్వహించే పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శక్కరికొండ కృష్ణ, జగదీశ్వర్, రూరల్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ కోరారు. ధర్పల్లిలో వారు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రూరల్ ప్రాంత పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. రూరల్ ప్రాంతంలోని ఏడు మండలాల పద్మశాలీలు సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులు చిలుక రాజు, జిల్లా సంఘం నాయకుడు గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీబీ సేవలపై అవగాహన సదస్సు

ఇందల్వాయి, అక్టోబర్ 27 : మండలంలోని గన్నారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ) ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆర్‌బీఐ ఎల్‌డీవో అనిల్‌కుమార్, టీజీబీ రీజినల్ మేనేజర్ పురం నవీన్ హాజరై మాట్లాడారు. బ్యాంకు సేవలు, రుణాలు, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం గన్నారం గ్రామానికి చెందిన ఎరుగు స్వరూపారాణికి రూ. 20.10 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ టక్కరి సంతోష్, సర్పంచ్ కుంట మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం





గోవూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. పాల్గొన్న రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి

ఖలీల్‌వాడి/ కోటగిరి/ మోస్రా (చందూర్), అక్టోబర్ 27 : జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఇంటింటికీ తిరిగి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

నగరంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఉమ్మడి కోటగిరి మండలంలోని హంగర్గాఫారం, సుంకినితోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సర్వే చేపట్టారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన వివరాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హంగర్గాఫారం సర్పంచ్ ఎజాజ్‌ఖాన్, సుంకిని గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్, ప్రభాకర్, గంగాధర్, మాధవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చందూర్ మండలకేంద్రంతోపాటు మేడ్‌పల్లి, మోస్రా మండలం గోవూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. చందూర్, గోవూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికీ వివరించారు. చందూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, సర్పంచ్ సాయారెడ్డి, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్ పాల్గొన్నారు. గోవూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తి శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పలాంచ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని 35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చందూర్ మండలం మేడ్‌పల్లి తండాలో...

## 'నిధి ఆప్కే నిఖత్' కు విశేష స్పందన




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 27 : కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్‌వో సౌజన్యంలో నిధి ఆప్కే నిఖత్ 2.0 కార్యక్రమాన్ని నగరంలోని ప్రెసిడెన్సీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంబంధిత అధికారులు ఆర్‌డీ చంద్రశేఖర్, మధుసూదనాచారి, మాల్యాద్రి, పవన్‌కుమార్, శ్రావణ్ కుమార్ హాజరై కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. పీఎఫ్ చందాదారులు, పెన్షనర్లు హాజరై తమ సమస్యలను విన్నవించగా.. అధికారులు పరిష్కరించారు. ప్రతినెలా 27వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, వేదికను ముందుగా తెలియజేస్తామని అధికారులు తెలిపారు.

## క్రాప్‌లోన్ చెక్కుల అందజేత

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 27 : మండలంలోని అర్గుల్ సొసైటీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి 106 సంఘ సభ్యులకు రూ.99,83,000 క్రాప్‌లోన్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అప్పల నడ్పి రాజన్న, డైరెక్టర్లు, బ్యాంకు మేనేజర్, సీఈవో తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగం పరిశీలన

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 27 : నగర శివారులోని కాలూర్‌లో వరి పంట కోత ప్రయోగాన్ని శుక్రవారం నిర్వహించగా.. జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. 25 చదరపు మీటర్ల పొలంలోని వరి పంటను కోసి, దిగుబడిని పరిశీలించారు. అనంతరం పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రదీప్‌కుమార్, మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్, ఏఈవోలు స్వాతిలత, రమాకాంత్, ఏఎస్‌వో దీపిక, డీవైఎస్‌వో గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

# భారత జాగృతి కన్వీనర్ల నియామకం



డిచ్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల కన్వీనర్లను అభినందిస్తున్న జాగృతి నాయకులు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, అక్టోబర్ 27 : భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆదేశానుసారం ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు అవంతి రావు సూచనల మేరకు డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల కార్యవర్గాలను శుక్రవారం ఎన్నుకున్నారు. రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్, యువజన విభాగం కన్వీనర్ సంతోష్‌నాయక్ గ్రామ కన్వీనర్లు, ఉప కన్వీనర్లను నియమించారు. మిట్టాపల్లి కన్వీనర్‌గా ప్రశాంత్, ఉపకన్వీనర్‌గా వంశీ, మిట్టాపల్లి తండా కన్వీనర్‌గా నాందేవ్, ఉప కన్వీనర్‌గా కృష్ణ, అమృతాపూర్ కన్వీనర్‌గా ప్రశాంత్, కో–కన్వీనర్‌గా ఎం.నవీన్, గొల్లపల్లి కన్వీనర్‌గా ఆనంద్, సుద్దపల్లి కన్వీనర్‌గా ప్రశాంత్, కో–కన్వీనర్‌గా సాయి, సాంపల్లి తండా కన్వీనర్‌గా ఏమాజీ, కో–కన్వీనర్‌గా గబ్బర్‌సింగ్, డిచ్‌పల్లి కన్వీనర్‌గా నవీన్, యానంపల్లి కన్వీనర్‌గా సతీశ్, కో–కన్వీనర్ శ్రీనివాస్, లింగసముద్రం కన్వీనర్‌గా నరేందర్, కో–కన్వీనర్‌గా సదానంద్, గంగాధర్, కోరట్‌పల్లి తండా కన్వీనర్‌గా మోతీలాల్, కో–కన్వీనర్‌గా కోలా ప్రకాశ్‌ను నియమించారు. కార్యక్రమంలో జాగృతి యువజన విభాగం కో–కన్వీనర్ విక్కీ, జాగృతి సీనియర్ నాయకుడు గంగాధర్‌గౌడ్, డిచ్‌పల్లి కన్వీనర్ బెడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి కన్వీనర్‌గా బి.రాకేశ్, కో–కన్వీనర్‌గా సలీం, త్రయంబక్‌పేట్ కన్వీనర్‌గా శివకుమార్, కో–కన్వీనర్ సందీప్, గండితండా కన్వీనర్‌గా కె.రాజు, వెంగల్‌పాడ్ కన్వీనర్‌గా ఎల్. వినోద్, కో–కన్వీనర్‌గా సుధాకర్, మెగ్యానాయక్ తండా కన్వీనర్‌గా డి.రమేశ్ నాయక్, దేవీతండా కన్వీనర్‌గా బాదావత్ ప్రకాశ్, గంగారాం తండా కన్వీనర్‌గా అశోక్, గన్నారం కన్వీనర్‌గా వడ్ల కిషన్, కో–కన్వీనర్‌గా రాజు, డొంకల్ తండా కన్వీనర్‌గా ప్రవీణ్, ఇందల్వాయి కన్వీనర్‌గా ఎం.గంగాధర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామకపత్రాలను అందజేశారు.